క్లుప్తంగా

జానారెడ్డిని కలిసిన వీరేశం



జానారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న వీరేశం

నకిరేకల్ : మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిని మంగళవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జానారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సత్కరించారు.

వేముల వీరేశాన్ని కలిసిన బొంగోనిచెర్వు నాయకులు

చిట్యాల : బొంగోనిచెర్వు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని హైదరాబాద్‌లో కలిసి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంగోనిచెర్వు ఉప సర్పంచ్ గునమల్ల నరేష్, నాయకులు కందాటి నర్సిరెడ్డి, సామిడి సాయికృష్ణారెడ్డి, కందాటి మహేందర్‌రెడ్డి, కందాటి మాధవరెడ్డి, కందాటి కొండల్‌రెడ్డి, కట్ట కిరణ్ ఉన్నారు.

కలెక్టర్‌కు వినతి

కనగల్ : తుర్కపల్లి పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనం పనులను నిలిపివేయాలని కోరుతూ గ్రామానికి చెందిన మాదాసు శ్రవణ్ మంగళవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశాడు. వేరే ప్రాంతంలో నిర్మించేలా చూడాలని కోరాడు.

గాంధీ విగ్రహానికి..

నల్లగొండ టౌన్ : కేంద్ర ప్రభుత్వం బుద్ధి మార్చాలని కోరుతూ మంగళవారం చేనేత కార్మిక సంఘం నాయకులు రామగిరిలోని మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్, మిర్యాల యాదగిరి, గణేశ్, వెంకన్న, శ్రీరంగం, మధు, భిక్షమయ్య పాల్గొన్నారు.

మున్సిపాలిటీ కార్యాలయంలో..

నకిరేకల్ : రోడ్ల విస్తరణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరుతూ బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనుగౌడ్, సింగిరెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి, చినేని జానీ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

కనగల్ : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చిన్నమాదారం గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామ పరిసరాలను శుభ్రం చేశారు. సర్పంచ్ దేప నరేందర్‌రెడ్డి, కార్యదర్శి నారాయణరెడ్డి, యాదయ్య తదితరులున్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులకు విద్యార్థుల మద్దతు

నల్లగొండ రూరల్ : మహాత్మాగాంధీ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అధ్యాపకులు చేస్తున్న నిరసనకు స్వేరో విద్యార్థి యూనియన్ ప్రవీణ్‌కుమార్, సందేష్ మంగళవారం మద్దతు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల్లో కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ కొద్ది రోజులుగా అధ్యాపకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

కేతేపల్లి : మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు 200 మంది మంగళవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్ సమక్షంలో కాంగ్రెస్‌లో పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరినవారిలో ఎంపీటీసీ సూదిరెడ్డి సంధ్య, ఉప సర్పంచ్ కొరివి సరిత, మాజీ ఎంపీటీసీ కీర్తి లక్ష్మి వెంకన్న, దామోదర్‌రెడ్డి, జూలకంటి వెంకట్‌రెడ్డి, ముప్పని నర్సిరెడ్డి, లకపాక ఉపేందర్, మేరుగుమళ్ళ భిక్షం, గాదరి సతీష్ ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా పాకాల సతీష్

శాలిగౌరారం : యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా మండలంలోని ఊట్కూరు గ్రామానికి చెందిన పాకాల సతీష్ నియమితులయ్యారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి జారీ చేసిన నియామక పత్రాన్ని మంగళవారం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేశ్ చేతులమీదుగా సతీష్ మంగళవారం నల్లగొండలో అందుకున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

చండూరు : టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నియోజకవర్గ సమావేశం మంగళవారం చండూరు మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నియోజకవర్గ (ఎలక్ట్రానిక్) అధ్యక్షుడిగా ఎరుకల వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీను, ఉపాధ్యక్షుడిగా శంకర్, గౌరవ సలహాదారుడిగా నల్ల స్వామి, గౌరవ అధ్యక్షుడిగా వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గార్లపాటి కృష్ణారెడ్డి, మధుసూదన్, బొమ్మరబోయిన వెంకన్న, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులు ప్రారంభం

మునుగోడు : గుండ్లోరిగూడెంలో మంచి నీటి పైపులైన్, డ్రెయినేజీల నిర్మాణానికి జెడ్పీటీసీ నారబోయిన స్వరూపరాణిరవి నిధుల నుంచి రూ. 3 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులతో పనులను మంగళవారం సర్పంచ్ పల్లెబోయిన యాదయ్య, ఎంపీటీసీ ఈద నిర్మలశరత్‌బాబు ప్రారంభించారు. కార్యదర్శి సునీత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా పరడ రోడ్డు

- ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు
- పట్టించుకోని పాలకులు

కట్టంగూర్ : మండలంలోని కల్మెర గ్రామం నుంచి పరడ గ్రామ శివారులో ఉన్న శాపల్లి గ్రామం వరకు సుమారు 6 కిలోమీటర్ల మేర రోడ్డు ధ్వంసమై రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరడ, నక్కలపల్లి, శాపల్లి, నారెగూడెం గ్రామాలకు చెందిన ప్రజలు ప్రతినిత్యం పలు పనుల నిమిత్తం మండల కేంద్రానికి, జిల్లా కేంద్రానికి ఈ రోడ్డు గుండా రాకపోకలు సాగిస్తుంటారు. ప్రజలు, రైతులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. పరడ గ్రామంలో ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఈ దారి గుండా ధాన్యం తరలించేందుకు రైతులకు తిప్పలు తప్పడం లేదు. గ్రామస్తులు పలుమార్లు సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులకు విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 13 సంవత్సరాల క్రితం కల్మెర నుంచి పరడ మీదుగా శాపెల్లి వరకు రోడ్డుకు ఆర్అండ్‌బీ అధికారులు మరమ్మతులు చేపట్టారు. రోడ్డు పూర్తిగా ధ్వంసమై ఆరు సంవత్సరాలుగా వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.

కంకరతేలిన తిమ్మాపూర్ రోడ్డు

పరడ నుంచి తిమ్మాపూర్ గ్రామం మీదుగా నిత్యం ద్విచక్ర వాహనదారులు రైతులు నెమ్మాని గ్రామానికి, నార్కట్‌పల్లికి రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు పొడవునా కంకర తేలి గుంతలు ఏర్పడడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను కోరినా పట్టించుకునే వారు కరువయ్యారు. సంబంధిత అధికారులు స్పందించి పరడ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకరంగా మూలమలుపులు

పరడ రోడ్డు గుంతలయమంగా మారడంతోపాటు మూలమలుపుల వద్ద రోడ్డుకు ఇరువైపులా చెట్లు గుబురుగా పెరిగి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మూల మలుపు వద్ద గతంలో జరిగిన ప్రమాదాల్లో పలువురు మృత్యువాత పడ్డారు. మూలమలుపుల వద్ద చెట్లు పెరగడంతో ఎదురెదురుగా రెండు వాహనాలు దగ్గరికి వచ్చేంత వరకు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మూలమలుపు వద్ద పెరిగిన చెట్లను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.



గుంతలమయంగా మారిన పరడ గ్రామానికి వెళ్లే రోడ్డు



కంకరతేలి ప్రమాదకరంగా ఉన్న తిమ్మాపూర్ - పరడ రోడ్డు

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి



కల్మెర నుంచి పరడ గ్రామం మీదుగా శాపెల్లి వరకు నిర్మించిన బీటీ రోడ్డు అడుగడునా గుంతలు ఏర్పడి ప్రయాణం ప్రమాదకరంగా మారింది. నిత్యం ఈ దారిగుండా మండల కేంద్రానికి, నల్లగొండకు వెళ్లేందుకు అవస్థలు తప్పడం లేదు. ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి.

– ఎస్ సైదులు, పరడ

ప్రగతి నివేదన సభ చరిత్రలో నిలిచిపోతుంది

- నల్లగొండ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలో రూ.913 కోట్లతో చేసిన అభివృద్ధి, శంకుస్థాపనల సందర్భంగా ఎన్జీ కాలేజీలో నిర్వహించిన ప్రగతి నివేదన సభ చరిత్రలో నిలిచిపోతుందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండలోని వీటీ కాలనీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొత్తం రూ.1300 కోట్లతో నల్లగొండ పునర్నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. గత 20 ఏళ్లలో చేయలేని అభివృద్ధిని నాలుగేళ్లలోనే చేసి చూపించానని అన్నారు. రాష్ట్రంలోనే నల్లగొండ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలుపుతానన్నారు. సభకు తరలివచ్చిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, ఫ్లోర్‌లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కౌన్సిలర్లు సమి, బోయినపల్లి శ్రీనివాస్, పూజిత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని వీటీ కాలనీ క్యాంపు కార్యాలయంలో నల్లగొండ నియోజకవర్గంలోని 400 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆడబిడ్డలకు మేనమామగా అండగా ఉంటూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం తీసుకువచ్చినట్లు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిలో నంబర్‌వన్‌గా నిలిచిన తెలంగాణపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్వలేక కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, అభిమన్యు శ్రీనివాస్, రావుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



నల్లగొండ టూటౌన్ : లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

కరపత్రం ఆవిష్కరణ

నల్లగొండ టౌన్ : ఉస్మానియా యూనివర్సిటీలో ఈ నెల 9న నిర్వహించనున్న ధర్మసమాజ్ పార్టీ స్టూడెంట్ వింగ్ ఆవిర్భావ సభకు జిల్లా నుంచి భారీ సంఖ్యలో విద్యార్థులు హాజరై జయప్రదం చేయాలని ధర్మసమాజ్ పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మహేందర్‌ముదిరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని పెద్దబండలో ఆవిర్భావ సభ కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ చిన్నిమహారాజ్, జిల్లా కమిటీ సభ్యులు లింగయ్య, అన్నమయ్య, మహేష్, సుభాష్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ఎదుట కార్పెంటర్ల ధర్నా

నల్లగొండ టూటౌన్ : కార్పెంటర్ దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మంగళవారం నీలగిరి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి. సలీం పాల్గొని మాట్లాడుతూ చిన్న దుకాణాలు పెట్టుకొని జీవనం సాగిస్తున్న వారిపై ట్రేడ్ లైసెన్స్ ఫీజులు కట్టాలని అధికారులు వత్తిడి తేవడం సరికాదని అన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో దండెంపల్లి సత్తయ్య, యూనియన్ పట్టణ అధ్యక్షుడు సలివోజు సైదాచారి, కార్యదర్శి దాసోజు ప్రభుచారి, బైరోజు ఆంజనేయులు, సోమయ్యాచారి, బ్రహ్మచారి, శ్రీనివాసచారి, నరసింహాచారి పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కార్పెంటర్లు

ఆశాలకు అన్యాయం చేస్తే సహించేది లేదు



అంగన్‌వాడీలకు సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

మర్రిగూడ : ఆశా కార్యకర్తలకు, అంగన్‌వాడీలకు అన్యాయం చేస్తే సహించేది లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆశా, అంగన్‌వాడీల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్, కొట్టం శ్రీనివాస్, ఆకుల రఘుమయ్య, శోభా, రజిత, నిర్మల, శోభారాణి, విఘ్నేశ్వరి, సువర్ణ, లక్ష్మీ, విజయశ్రీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు కాంగ్రెస్ సంఘీభావం

మహిళలకు అన్యాయం చేస్తే మంచి రోజులు ముగిసినట్లేనని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలో అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపిన మాట్లాడారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ తరుపున రాబోయే ఎన్నికల్లో ఇచ్చే హామీ పత్రాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్, కల్లెం జైపాల్‌రెడ్డి, మాదగోని కృష్ణయ్య, వెన్నమనేని సుధాకర్‌రావు, సిరిపంగి శ్రీనివాస్, కొట్టం శ్రీనివాస్, రామిని యాదగిరిరెడ్డి, శ్రీనునాయక్, రామలింగాచారి, ఐతపాక జంగయ్య, మాదగోని కృష్ణయ్య, చిట్యాల రంగారెడ్డి, మేకల నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందిస్తున్న ఎంపీ కోమటిరెడ్డి

నల్లగొండ : పట్టణంలోని 13వ వార్డుకు చెందిన కాశమల్ల నేహ్యా ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఫీజు చెల్లించడానికి డబ్బులు లేకపోవడంతో ఎంపీ కోమటిరెడ్డిని ఆశ్రయించింది. ఆ విద్యార్థినికి ఎంపీ కోమటిరెడ్డి మంగళవారం రూ.లక్ష ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో నల్ల గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరు లక్ష్మయ్య, 13వ వార్డు నాయకులు పాల్గొన్నారు.

కనగల్ : మండల పరిధిలోని పగిడిమర్రి గ్రామానికి చెందిన ఇటికాల రామలింగం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం రూ.10 వేల నగదును స్థానిక సర్పంచ్ గోలి నర్సిరెడ్డి ద్వారా అందించారు.

మునుగోడు : మండలంలోని కోతులారం గ్రామానికి చెందిన పోలోజు శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి పంపిన రూ. 10వేల నగదును మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కందుల సూర్యప్రకాష్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఏపూరి యాదయ్య, వీరమళ్ల నర్సింహ, మేకల అంజయ్య, పూల అంజమ్మ, కందుల పెంటయ్య, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు రేట్లు పెంచాలి

నల్లగొండ టౌన్ : రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న హమాలీలకు కూలీ రేట్లు పెంచాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూలీ రేట్ల ఒప్పందం గడువు ముగిసినప్పటికీ రేట్లను పెంచడం లేదన్నారు. ఈ సమావేశంలో ఎండీ సలీం, దండెంపల్లి సత్తయ్య, సాగర్ల యాదయ్య, సైదులు, లింగయ్య, నర్సింహ, భిక్షం, సూరజ్, మిథిలేష్, వీరకిశోర్, కపిల్, నందు తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే వారికి ప్రాధాన్యం ఇవ్వాలి

నకిరేకల్ : పార్టీని నమ్ముకుని జెండా మోస్తున్న వారిని, పార్టీ కోసం పనిచేసిన వారిని అధిష్టానం గుర్తించి రాబోయే శాసన సభ ఎన్నికల్లో ప్రాధాన్యం ఇవ్వాలని నకిరేకల్ మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీర్మానించారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు సమావేశమై పలు తీర్మానాలు చేశారు. నియోజకవర్గంలో పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సేవలందించిన దైద రవీందర్, కొండేటి మల్లయ్య, వేదాస్ శ్రీధర్, నలగాటి ప్రసన్నరాజ్‌లకు అధిష్టానం సముచిత స్థానం కల్పించాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పార్టీ కోఆర్డినేషన్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో లింగాల వెంకన్న, యాసా కరుణాకర్‌రెడ్డి, నూనె కోటి, దోరెపల్లి యాదగిరి, తోడుసు సైదులు, బాదిని సోమయ్య, సామ రవీందర్‌రెడ్డి, కొండ శంకర్‌గౌడ్, చింత పున్నమయ్య, రాచకొండ గోవింద్, పోలగాని వెంకటేష్, రంగారెడ్డి జిల్లా సంపత్, జాజుల శ్రీనివాస్, సూదిరెడ్డి, వెంకట్‌రెడ్డి, బొప్పని మహేందర్, రాచకొండ శంకర్, ముద్దం విజయ్, సందినేని వెంకటేశ్వరరావు, మహిందర్‌రెడ్డి, దేవులపల్లి వెంకన్న, సర్వర్, శ్రీనివాస్‌యాదవ్‌లు ఉన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని గీతా విజ్ఞాన మందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన 1998–99 విద్యా సంవత్సరం ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా ఆనాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, పురుషోత్తమాచార్యులు, ఆంజనేయులు, మిట్టపల్లి రాజేందర్, పూర్వ విద్యార్థులు చైతన్య, కవిత, సృజన, సరిత, సంతోషి, విజయశ్రీ, కిశోర్, రంజిత్, క్షీరసాగర్, దయాకర్, ప్రణీత్, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

కేతేపల్లి : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం కేతేపల్లిలో ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలకు గృహలక్ష్మి ఇంటి మంజూరు పత్రాలు, బతుకమ్మ చీరలు, కల్యాణలక్ష్మి చెక్కులు, గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు ఆట వస్తువులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దారు మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మారెడ్డి, నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బడుగుల శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిమట వెంకన్న సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం

రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతేపల్లి మండలంలోని ఇప్పలగూడెం వ్యవసాయ మార్కెట్ స్థలంలో రూ.2.08 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మాజీ చైర్మన్ చల్ల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, వ్యవసాయ మార్కెటింగ్ కార్యదర్శి శ్రీనాథ్‌నాయుడు, సర్పంచ్‌లు డి.వీరయ్య, కట్ట శ్రవణ్, బచ్చు జానకిరాములు, ఉప సర్పంచ్ శేఖర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిమట వెంకన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు

నార్కట్‌పల్లి : కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్న మాటలు నమ్మి మోసపోవద్దని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రజలను కోరారు. గృహలక్ష్మి పథకం 500 మంది లబ్ధిదారులకు పట్టాలు, క్రీడా ప్రాంగణాలకు సామగ్రి, బతుకమ్మ చీరలను జిల్లా అడిషనల్ కలెక్టర్ హేమంత్ పాటిల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డితో కలిసి నార్కట్‌పల్లిలో పంపిణీ చేశారు. అనంతరం రూ.2 కోట్ల 27 లక్షల నిధులతో చిన్ననారాయణపురం–చౌడంపల్లి బీటీ రోడ్డు మరమ్మతు పనులకు శంకుస్థాపన, బెండల్‌పహడ్ గ్రామంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన, చిన్న తుమ్మలగూడెంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన, రూ.10 లక్షలతో నిర్మించిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, డీఆర్‌డీఓ కాళిందిని, ఎంపీడీఓ యాదగిరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



కేతేపల్లి : ఇంటి మంజూరు పత్రాలు, బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

సైన్స్ పరికరాల పంపిణీ

నకిరేకల్ : మండలంలోని మంగళపల్లి, తాటికల్, నోముల, ఓగోడు జెడ్పీ హైస్కూళ్లకు జెడ్పీ నిధుల నుంచి మంజూరైన సైన్స్ పరికరాలను మంగళవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, కేతేపల్లి జెడ్పీటీసీ స్వర్ణలత, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, ఎంఈఓ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేత

తమకు పారితోషికం రూ.18వేలకు పెంచి ఫిక్సిడ్ వేతనాలు అందించాలని కోరుతూ ఆశా కార్యకర్తలు నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. వంటెపాక వెంకటేశ్వర్లు, పెంజర్ల సైదులు, వెంటకమ్మ, బి.రేణుక తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయుల నిరసన

నల్లగొండ : ధనిక రాష్ట్రం అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అతి తక్కువ ఐఆర్ ప్రకటించి ఉద్యోగులను, ఉపాధ్యాయులను వంచించడమే అని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం అన్నారు. నల్లగొండలోని యూటీఎఫ్ భవన్‌లో మంగళవారం సాయంత్రం ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడారు. 10 శాతం తగ్గకుండా ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను విడుదల చేయాలని కోరారు.

నకిరేకల్ : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా 5 శాతం మధ్యంతర భృతి ప్రకటించడాన్ని ఖండిస్తూ నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్‌తో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు మంగళవారం నల్లాబ్యాడ్జీల ధరించి నిరసన తెలిపారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు టి. నర్సింహమూర్తి, కే.శ్రీనివాస్, తిరుమలయ్య, శంకరయ్య, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చిట్యాల : ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు శాతం ఐఆర్ ప్రకటించడాన్ని నిరసిస్తూ చిట్యాల మండలం ఉరుమడ్ల, వట్టిమర్తి గ్రామాల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు మంగళవారం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఐఆర్‌ను ఐదు శాతం నుంచి ఇరవై శాతం పెంచాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

కేతేపల్లి : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు 20 శాతం ఐఆర్ ఇవ్వాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి.కుశలవరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కేతేపల్లిలో నిర్వహించిన పీఆర్టీయూ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో బుధవారం నకిరేకల్ నిర్వహించనున్న సంఘం రీజినల్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు. సంఘం మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వి.రాధాకృష్ణమాచార్యులు, సారింగి సైదులు, ఎ.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఐఆర్‌ను 5 నుంచి 20 శాతంకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న డీఏ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం దుగినవెల్లి, కట్టంగూర్ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. హెచ్ఎం అంబటి అంజయ్య, ఉపాధ్యాయులు మిట్టపల్లి మురళయ్య, రంగరాజు జ్యోతి, కృష్ణ, సుజాత, సునిత, గిరిబాబు తదితరులున్నారు.

శాలిగౌరారం : ఉపాధ్యాయులకు 5 శాతం మధ్యంతర భృతిని ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తున్నామని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు మహ్మద్ రఫీ, అల్లం శంకర్ అన్నారు. వారివెంట రాకేశ్‌కుమార్, రాములు, యశోద, జయసాగర్, చక్రపాణి, రవికుమార్, కిశోర్, రామకృష్ణారెడ్డి, లింగారెడ్డి, యాదగిరి, గోవర్ధన్, మల్లేష్, శ్రీను, అల్లావుద్దీన్, సైదులు, శ్రీహరి ఉన్నారు.



నకిరేకల్ : నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

బీసీ కులగణన చేపట్టాలి

శాలిగౌరారం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే బీసీ కులగణన చేపట్టాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బొల్లేపల్లి స్వామిగౌడ్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

విద్యాభివృద్ధికి కృషి

మర్రిగూడ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులల విద్యాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని కుంభం నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మేటిచందాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల చదువుల నిమిత్తం విద్యా వలంటీర్లను నియమించగా ఆయన వేతనాలను అందింజేసి మాట్లాడారు. సర్పంచ్ జంగిలి రవిలక్ష్మీప్రసన్న, ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటయ్య, విద్యా వలంటీర్లు పాల్గొన్నారు.

'ప్రగతి నివేదన సభ విఫలం'

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలో నిర్వహించిన ప్రగతి నివేదన సభ విఫల సభ అని, సభకు 10 వేల మంది కూడా రాకపోవడంతో భూపాల్‌రెడ్డి ఆవేదన సభగా మారిందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రగతి నివేదన సభలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సానుభూతి కోసం ఏడ్చాడని, అభివృద్ధి చేస్తే ఏడ్చేది ఎందుకని అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎడమ కాల్వకు నీళ్లు ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంత రెడ్డి శ్రీదేవిరెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాసోజు యాదగిరాచారి, పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

చిట్యాల : లఖీంపూర్ కేరీ ఘటనకు నిరసనగా చిట్యాలలో మంగళవారం తెలంగాణ రైతు సంఘం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ పాల్గొని మాట్లాడుతూ లఖీంపూర్ కేరీ ఘటనకు బాధ్యుడైన కేంద్ర మంత్రి అజయ్‌కుమార్ మిశ్రాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. సీపీఎం మండల రూరల్ కార్యదర్శి అరూరి శ్రీను, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, లడే రాములు తదితరులు పాల్గొన్నారు.

నల్లా జెండాలతో నిరసన

నకిరేకల్ : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్లా చట్టాల రద్దు విషయంలో ఆనాడు రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ నకిరేకల్ పట్టణంలో ఏఐకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నల్లజెండాలతో నిరసన తెలిపారు. రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల, మండల కార్యదర్శి మర్రి వెంకటయ్య, వెంకటరంగారెడ్డి, మంగమ్మ, రాచకొండ వెంకట్‌గౌడ్, బొడ్డుపల్లి లక్ష్మి, నరసయ్య, నరసింహారెడ్డి, వంటిపాక వెంకటేశ్వర్లు, కృష్ణ పాల్గొన్నారు.



చిట్యాల : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం, రైతు సంఘం నాయకులు

వేతనాలు చెల్లించే వరకు సమ్మె

నల్లగొండ టౌన్ : మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లించేంత వరకు సమ్మె కొనసాగుతుందని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలె సత్యనారాయణ అన్నారు. మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికులు డీఈఓ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కస్తూరిబా పాఠశాలలో భోజనం వడ్డిస్తున్న కార్మికులకు ఇస్తున్న విధంగానే మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు ఇవ్వాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని, కార్మికులకు యూనిఫాం కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అల్లి అనురాధ, దొడ్డి అండాలు, దండ పుష్పలత, శిలుముల ఇంద్ర, అలివేలు, మహేశ్వరి, ముత్తమ్మ, లింగమ్మ, బేబమ్మ, అనిత, రేణుక, నాగమ్మ, మాణిక్య, ముత్తమ్మ, రమణమ్మ, కాశమ్మ పాల్గొన్నారు.